# సమన్వయం - అమలు విధానం

**"భారతదేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకుంటోంది"**

**"బాలల జ్ఞానేంద్రియ వికాసం సంపూర్ణ వికాసానికి నాంది"**

**"ఆరోగ్య విద్య వ్యక్తిత్వ వికాసానికి తొలిమెట్టు"**

**"అందరూ చదవాలి ...... అందరూ ఎదగాలి"**

ఈ నినాదాలన్నీ విద్యకూ ..... ఆరోగ్యానికి వున్న అవినాభావ సంబంధాన్ని చాటి చెపుతున్నాయ్. ఆరోగ్యంగా వుంటేనే విద్యా సంసిద్ధత సాధ్యమవుతుంది. అనారోగ్యం, శారీరక, మానసిక అభివృద్ధి లేని ప్రతికూల పరిస్థితుల మధ్య విద్యను అభ్యసించడం సాధ్యం కాదు. సంక్లిష్ట జీవన పరిస్థితులు బాలలను వారి యొక్క విద్యా తిరోగమనాన్ని శాసిస్తాయి. అయితే ఏ దేశమైనా శాస్త్రీయ, యాంత్రిక మేధో సమృద్ధిని సాధించిందంటే అక్కడ వారి బాలలు ఉన్నతమైన ప్రమాణాల మధ్య విద్యను అభ్యసిస్తున్నారని అర్ధమౌతుంది. దేశ ఉజ్వల భవిష్యత్తుకు బాలల విద్య పటిష్ట పునాది వంటిది.

విద్యాహక్కు చట్టం 2009, బాలల హక్కులను స్థిరీకరిస్తూ, వారు విద్యనభ్యసించడానికి అనుకూలమైన పరిస్థితులు, సదుపాయాలు కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగానే, 14 నవంబర్ 2010 సం॥ నుండి "జవహర్ బాల ఆరోగ్యరక్ష" అనే పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని ఆరంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 5-15 సం॥ మధ్యనున్న బాల బాలికలు ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షణలో పాఠశాల విద్యను పూర్తి చేసుకుంటారు. ఒక నివేదిక ప్రకారం 90 శాతం మంది పిల్లలు పాఠశాలల్లో నమోదవుతున్న వారిలో 70 శాతం మందే పాఠశాలకు హాజరవుతున్నారు. మిగతా 20 నుండి 30శాతం మంది బాలలు వివిధ అనారోగ్య ఇతర కారణాలచే పాఠశాలకు హాజరు కాలేకపోతున్నారు. ఈ అవరోధాన్ని అధిగమించడానికి, పాఠశాల పిల్లలకు విద్యను మాత్రమే కాక వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తుందనే నమ్మకాన్ని కలిగించడానికి, కౌమార ప్రాయానికి చెందిన తరాన్ని ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమం సక్రమంగా అమలు జరగడానికి విద్య మరియు ఆరోగ్య శాఖాధికారులు వారివారి విధులను క్రింద తెలిపిన విధంగా అమలు చేయాలి.

## ప్రధానోపాధ్యాయుల విధులు

★ బడిలోని విద్యార్థులందరికి ఆరోగ్య పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టాలి.

★ తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య విద్యాప్రగతి రికార్డులను (SHER కార్డు) తగు రీతిలో బడిలో భద్రపరచునట్లు చేయాలి.

★ పాఠశాల ఆవరణము పరిశుభ్రంగా వుంచుట, మంచినీటి సరఫరా మరియు మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా జరుగునట్లు చూడాలి.

★ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలను దత్తత తీసుకున్న ఆరోగ్య కార్యకర్త (M.P.H.A. (M.F)) ల పేర్లు, ఫోన్ నెంబర్లు అందరికీ కనిపించేట్లు బడి బయట గోడపై పెయింట్‌తో వ్రాయించాలి.

★ ఆరోగ్య క్లబ్బులను ఏర్పాటుచేసి ప్రతివారం ఆరోగ్యక్లబ్బు సమావేశం ఏర్పాటుచేయాలి.

★ ఆరోగ్యంపై అవగాహన మరియు శ్రద్ధ గల పిల్లలను (చిన్నారి డాక్టర్స్) ప్రతి తరగతి నుండి గుర్తించి వారికి ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించి, వారి ద్వారా పిల్లలకు ఆరోగ్యవిద్యను ఏర్పాటుచేస్తూ వారే తోటి పిల్లల ఆరోగ్యాన్ని మరియు వ్యక్తిగత పరిశుభ్రతను పరిశీలించేలా ఏర్పాటుచేయాలి.

★ క్రమానుసారం జరుగు ఎస్.ఎం.సి. సమావేశాలలో ఆరోగ్య ప్రాముఖ్యతనూ, ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన పద్ధతులనూ వివరించాలి. రిఫరల్ పిల్లల చికిత్స గురించి చర్చించాలి.

★ ప్రతి రోజూ ఉదయం ప్రార్థనా సమావేశంలో విద్యార్థులకు రోజువారీ THEN HE పరిశీలించి, చర్చించాలి.

| | | |
|---|---|---|
| సోమవారం | T | Teeth & Tongue |
| మంగళవారం | H | Head & Hair |
| బుధవారం | E | Eye & Ears |
| గురువారం | N | Nose & Nails |
| శుక్రవారం | H | Heart & Hands |
| శనివారం | E | Equipment పుస్తకాలు, బట్టలు, పెన్నులు మొ॥ |

★ ఉన్నతమైన జీవన విధానానికి పరిశుభ్రకరమైన అలవాట్లు, విలువలు, నైతిక, ఆరోగ్యం గురించి సంబంధిత నిష్ణాతులచే సూచనలు, సలహాలు ఇప్పించాలి.

## ఉపాధ్యాయుల విధులు

★ తరగతిలోని ప్రతి విద్యార్థి తన ఆరోగ్య కార్డును (SHER కార్డు) పొందేలా చూడాలి.

★ వైద్యుల బృందం బడిని సందర్శించుటకు ముందే ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య విద్యప్రగతి రికార్డును వ్రాసివుంచుట మరియు భర్తీ చేయవలసిన విషయాలను నింపుటలో అవసరమైన మేరకు ఆరోగ్య సిబ్బంది సహకారాన్ని పొందాలి.

★ ఆరోగ్య మరియు వైద్య బృందం పాఠశాలలను సందర్శించే వేళలో విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి, వారి పిల్లల స్థితిగతులను తెలుసుకొని, ఆ విషయాలను ఆ విద్యార్థి యొక్క ఆరోగ్య రికార్డులో నమోదు చేసిన తరువాత వారి సంతకాలు సేకరించాలి.

★ నిర్ణయించిన సంవత్సరంలో విద్యార్థుల ఫొటోలు సేకరించి, వాటిని క్రమంగా రికార్డులలో అంటిస్తూ, వారి వయస్సుకు తగిన భౌతిక మార్పులను, ఎదుగుదలలనూ క్రమం తప్పకుండా నమోదు చేయాలి.

★ అనారోగ్యం చేత ఎవరైనా విద్యార్థులు వారం కన్నా ఎక్కువ రోజులు పాఠశాలకు హాజరుకానిచో ఆ విద్యార్థుల వివరాలను, తదుపరి చర్యల నిమిత్తము పాఠశాల ప్రధానోపాధ్యాయులకూ మరియు నియమిత ఆరోగ్య కార్యకర్త, తల్లితండ్రులను కలిపి రప్పించాలి నివేదించాలి.

★ శిక్షణా కరదీపికలో పొందుపరచిన విధంగా ఆరోగ్యవిద్యను పిల్లలకు బోధిస్తూ అవసరమైన సన్నివేశాలకు, సందర్భాలకు ఆరోగ్య కార్యకర్త రప్పించి నివేదించాలి, సహకారాన్ని తీసుకోవాలి.

★ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి కావలసిన సదుపాయాలను, అవసరాలను తీర్చే విషయంలో శ్రద్ధ వహించాలి.

★ విద్యార్థుల ఆరోగ్య విషయాలను తెలిపే People wise Teacher Responsibility/Sick రిజిష్టరును నిర్వహించాలి.

## ఆరోగ్య కేంద్రం (PHC/UHC) వైద్యాధికారి బాధ్యతలు

★ తన పరిధిలోని 5-15 సం॥ వయస్సు గల 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి సంవత్సరంలో కనీసం రెండుసార్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడేలా చూడాలి. ఆరోగ్య పరీక్ష వివరాలను SHER నందు నమోదు చేయాలి.

★ పాఠశాలలో ఆరోగ్య పరీక్షల నిర్వహణ అయిన వెంటనే Chip Format ను నింపి, నకలును ప్రధానోపాధ్యాయునికి MEO గారికి ఇవ్వాలి. రిఫరల్ పిల్లల వివరాలు PHC/MRC నందు నమోదు చేయాలి.

★ ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలల Consolidate CHIP Format రిపోర్టును MEO/SPHO/JBAR కోఆర్డినేటర్ గారికి పంపించాలి.

★ ప్రతి మంగళవారం Referral Day అయినందున, అనారోగ్యంతో గుర్తించబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు/పారా మెడికల్ సిబ్బంది ప్రోత్సహంతో తల్లిదండ్రుల చేత Referral కేంద్రానికి పంపే ఏర్పాట్లను పర్యవేక్షించాలి.

★ విద్యాసంవత్సరంలో రెండుసార్లు ప్రతి విద్యార్థికి నట్టల నివారణ, (డీ వార్మింగ్) మందుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి.

★ రక్తహీనతను అధిగమించడానికి ఐరన్ ఫోలిక్ ఆసిడ్ గుళికలను ప్రతి గురువారం అందించే (WEEKLY IRON FOLIC ACID SUPPLEMENTATION WIFS) కార్యక్రమాన్ని చేపట్టాలి.

★ వయస్సు కనుగుణంగా విద్యార్థులందరికీ వ్యాధినిరోధక టీకాలను ఇప్పించాలి.

★ నెలలో నిర్దేశించిన గురువారం పారామెడికల్ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బంది అంతా శిక్షణా కరదీపికలో పొందుపరచిన విధంగా ఆరోగ్య విద్యాబోధనను బడిపిల్లలకు నేర్పాలి. చికిత్స ఇప్పించడం, రెఫరల్ కేసు వివరాలను విద్యార్థి ఆరోగ్య (SHER) కార్డు నందు నమోదు చేయాలి.

★ యువ క్లినిక్స్‌లో కౌమారుల ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు, సంక్లిష్ట పరిస్థితులకు తగిన మంత్రణ (కౌన్సిలింగ్) సూచనలు/సలహాలు ఇప్పించాలి.

★ తరగతుల్లోని విద్యార్థులు చర్చావేదికల్లో పాల్గొని, తమ అభిప్రాయాలనూ, భావాలనూ స్వేచ్ఛగా వ్యక్తీకరించాలి. చక్కగా వివరించినవారికి ప్రోత్సాహకాలను అందించాలి.

"ఆరోగ్యమే మహాభాగ్యం" అంటారు. ఆరోగ్యంగా వున్న పిల్లలే చదువులో కూడా ముందుంటారన్నది సత్యం. ఈ ప్రయత్నంలో భాగంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, అందరూ పరస్పరం చర్చించుకుని, సమన్వయంతో ప్రణాళికలను రూపొందించుకుని, కార్యక్రమాన్ని పాఠశాలలో అమలు చేయాలి. పిల్లల శారీరక, మానసిక భావోద్వేగ అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సేవలు అందించడం మనందరి బాధ్యత. పిల్లలకు సేవలు అందించడం ఒకవరంగా, అదృష్టంగా భావించాలి. ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చేయాలి. అధికారులందరూ తమ తమ పరిధిలో "జవహర్ బాల ఆరోగ్య రక్ష" కార్యక్రమ బాధ్యతలను నిర్వహించాలి.

## చక్రాలపై ఆరోగ్యం (SWASTHH ON WHEELS)

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి, ప్రజలను మమేకము చేయడానికి ఏర్పాటుచేసిన నూతన వ్యూహం. ఆరోగ్య కేంద్రం వారి ఆశ్రమ, గురుకుల, KGBV వసతిగృహాలు గల పాఠశాలలను ఎంపిక చేసి అందు ఒకరోజు జవహర్ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ పిల్లల యందు సహ పాఠ్య ప్రణాళికా కృత్యాలు నిర్వహించాలి.

చిన్నారి డాక్టర్లు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామైఖ్య సంఘాలు ఇతర ముఖ్యులతో వివిధ సమన్వయ కార్యక్రమము అమలుచేయాలి. జిల్లా నందు అన్ని కేంద్రాలలో సమావేశం నిర్వహించిన అనంతరము ఉత్తమ వ్యక్తులను, సంస్థలను గుర్తించి జిల్లా కలెక్టర్ గారి సమక్షములో అవార్డులు ప్రదానం చేయాలి.

**UNITE FOR CHILDREN HEALTH EDUCATION**



చక్రాలపై ఆరోగ్యం

**SCHOOL WATER AND SANITATION TOWARDS HEALTH AND HYGIENE**